చాలా పేర్లుండేవి. ఈవిణ్ణి చూసిన వాళ్ళు నిద్రాదేవికి విడాకు లిచ్చారంటే నమ్మి. ఒకవేళ నిద్రాదేవి నొదలకపోతే, ఆ కాసేపు స్వప్న కాంతతో గడిపేవారు—' జ్ఞాపకాల సౌందర్యంతో అధికారి కళ్ళు మెరుస్తున్నాయి.

'....ఆవిడకి కొంచెం ముందుగా కుర్చీలో యీ వ్యక్తి ఎవరు చెప్పుకో-పాగా వుంది. గుర్తు పట్టవులే!.... నేనే-యిప్పుడంటే జుట్టంతా వూడిపోయిందిగాని....ఆ వ్యక్తి యీ వ్యక్తి కోసం పరితపించిందంటే ఆశ్చర్యపడతావా?' జ్ఞాపకాలశక్తితో అధికారి కాల ప్రవాహంలో ఎదురీత సాగించాడు.

'ఆ, నే నాశ్చర్యపడతాను' అన్నాడు కొండయ్య. అధికారి నిర్ఘాంతపొయ్యాడు. ప్రశ్నార్థకంగా కనుబొమ్మలు చిట్లించాడు.

'స్త్రీలు పరితపించరు; యితరులకి పరితాపం కలిగిస్తారు. అట్లా పరితపించిన వ్యక్తులలో తమరొకరు కావచ్చు.'

అధిరికి చాలా కోపం వొచ్చింది.

'మంచివాడివే-ఆ రోజుల్లో నన్ను నువ్వు చూళ్ళేదు మరి. అప్పటి శక్తి, అందం, దర్జా; యిప్పటి అనుభవం, జ్ఞానం-యీ రెండూ కలిస్తేనా-'అని అవి కలిస్తే యెట్లా వుంటుందో వూహించుకుంటూ నిశ్శబ్దంలోపడ్డాడు అధికారి.

'ఈ రెండూ కలిసిన వాళ్ళకి స్త్రీలే అక్కర్లేదు: కలవని వాళ్ళు స్త్రీలకి అక్కర్లేదు.'

'నీకేం తెలీదు-నీకు పెళ్లా, పెడాకులా-ఆడదాని మొహం మెరుగుంటేగా!'

'మొహం నే మెరుగను, కాని మనస్సు ఎరుగుదును.'

'ఏం తిథి! ఒకప్పుడు గంద్రగోళం చేసినవాడి వైఖరే నీది-నారే, 'తంటే' అమ్మగా 'చేంచేస్తున్నారు!'

'కట్టుకుంటున్నారండి.'

'నువ్వు పూర్ణోళ్ళు దుష్టులట్రా—'

తంటి వెళ్లాడు. అధికారి తన కుర్చీ యింకా దగ్గరగా లాక్కొని, దాన్ని స్తంభానికి ఆనించాడు.

మేజిస్ట్రేటుగారు ఆ యింట్లోకి రావడం, బదిలీ అయి వెళ్ళిపోవడం, మేడ ఖాళీ అవడం జరిగిపోయింది. అప్రయత్నంగా ఆ సాయంత్రం దొడ్డివేపు వెళ్ళాను. దొడ్లో తాపీవాళ్లు పని చేస్తున్నారు. నేను మెట్ల దగ్గరకి వెళ్ళి కూర్చున్నాను. వెనకటి ఆటలన్నీ జ్ఞాపకొచ్చాయి. ధనం గారి వాళ్ళందరూ ఆ వూళ్ళోంచి. ఎక్కడికో వెళ్ళిపొయ్యారని నాకు తెలుసు. కాని మళ్ళా వొచ్చిన విషయం తెలీదు.

ఎవరో ముసలమ్మ అల్లా నేవున్న చోటుకొచ్చింది.

'ఎవరికోసం?'

'లోపలికెందుకు? తాపీ కుర్రవాడివా?'

అవునన్నట్లు తల పంకించాను. ముసలమ్మ మెట్లెక్కి వెళ్ళిపోయింది. ఏదో ఆలోచనలో పడ్డాను; ఎంత సేపైందో తెలీదునాకు.

'ఎవరది?'

ఎప్పుడో స్వప్నంలో విన్న కంఠం అది. పైకి చూశాను.

మెట్లపైన చివ్వర 'రాణి' కనబడింది——వొళ్ళంతా బంగారమే. వజ్రాలు ధగధగా మెరిసిపోతున్నాయి. లక్ష్మి చూస్తే ఏడుస్తుందని పించింది. నా కళ్లు తడిసినాయి.

'నువ్వా!'

ఎంతలో ఇంద్రధనుస్సులా ఆమె కళ్లు ఆశ్చర్యంతో వొణికాయి. నగలన్నీ 'అవును' అన్నట్లు నిశ్శబ్దంగా శబ్దించాయి. చిన్ని నల్లబొట్టు, దానిచుట్టూ ఎర్రబొట్టు. అన లా మొహమే. దేవకన్యక బొట్టులాగుంది. చిన్ని తెల్లపువ్వు; దానిచుట్టూ ఎర్ర పువ్వులు; అన లా అదే అప్సరస అతలో పువ్వులాగుంది.'

అధికారి, దగ్గి, కదిలాడు.

'అదే వొద్దన్నది.'

కొండయ్య దీనంగా చూస్తూ, మాట వినిపించుకోకుండా చెప్పడం మొదలెట్టాడు.

'ధనం మెట్లు దిగుతుం డనుకున్నాను. దిగలేదు. నేనలా నిలబడి పొయ్యాను. ధనం అటూ యిటూ చూసింది. లోపలి కెళ్ళి. గది తలుపులు మూసేసి మళ్ళా వచ్చింది. పైకి రమ్మన్నట్లు

తుడిచేసుకుంటూ- మెట్లపైనుంచి చూసి చేతిలో కత్తి గిరవాటెట్టి, కిందికి దిగి వొచ్చాడు. కొండయ్యని చూశాడు. తంబిని కేకేసి బండి తీసుకురమ్మన్నాడు, ఆస్పత్రికి.

కళ్యాణి దిగాలుపడి కూర్చుండిపోయింది, నాడిపరీక్ష చేసింది. లాభం లేదన్నట్లుగా పెదవులు చప్పరించి, బిక్కమొహం పెట్టింది.

'ఎవరు, నాన్నా' అంది కళ్యాణి.

'దౌర్భాగ్యుడు' అన్నా డధికారి.

మళ్ళా 'అదేమిటి అల్లా అంటావు. వుండు, ఎవర్నైనా పిలుచుకొస్తాను. అరుణా! యిల్లా రా. కొండయ్యని చూడు, యిప్పుడే వొస్తా-' అని అధికారి, మూలనున్న కర్రతీసుకుని, బైటికి నడిచాడు.

'అమ్మా, రావే-నాకు భయంగా వుంది' అంది కళ్యాణి.

'తంబి' గ్లాసుతో నీళ్ల తెచ్చాడు. కొండయ్య నుదుటికి మోకాలుచిప్పకీ పెద్దగాయాలు తగిలాయి, ఇంకా నెత్తురు కారడం లేదు.

అరుణ, మెట్లపైన నిలబడి చూసింది.

కొండయ్య కళ్ళు సన్నగా తెరుచుకున్నాయి. నిశీధి తలుపులు తెరుచుకున్నట్లు- కళ్యాణిమొహం నల్లగా వొంకరగా కనిపిస్తోంది. ధనం, రాణీ, సరస్వతి, అన్నీ కలిపిన మొహం. మెట్లపైకి చూడ దానికి యత్నిస్తున్నాడు. ఎన్ని మెట్లు? నాలుగు, ఐదు, ఎనిమిది- యింకా పైకి-పది. పదహారు-ఇరవై కొండయ్య మెడపడిపోయింది. ఇరవై రెండు, అరుణపాదాలు కనిపించాయి. నిశీధితలుపులు మూసు కున్నాయి 'అయ్యో! చచ్చిపొయ్యాడు- ఇంకేముంది?-' అని కళ్యాణి లేచి, పిచ్చిదానిలా, బైటికి, లోపలికి తిరుగుతోంది. అరుణ గదిలో కెళ్లిపోయింది.

'తంబి' మేడమీద కెళ్ళాడు. అరుణ వాణ్ణి పిలిచి, ఏదో చెప్పింది. వాడు కిందికి దిగి-కొండయ్య చేతులు సవరించి, చిటికిన వేలుకున్న వుంగరాన్ని తీసేశాడు. కళ్యాణి ఏమీ తోచక మెట్లెక్కి- అమ్మదగ్గర కెళ్ళింది గదిలోకి, అరుణ కిటికీ అద్దంలోంచి ఆకాశంలోకి

